# చీరాలలో ఘనంగా సాగర

## హారతి నిర్వహించడం ప్రశంస నీయం

**భారత ధర్మదేవత బిరుదాంకితులు, శ్రీ శైవక్షేత్ర పిఠాధిపతులు, శ్రీ బ్రహ్మచారి శివస్వామీజీ**

**జనవరి 5 విజయవాడలో జరిగే హిందూ శంఖారావానికి హాజరై, జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన శివ స్వామీజీ**





**చీరాల, డిసెంబర్ 14,పెన్ పవర్**

హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ్ డాక్టర్ తాడివలస దేవరాజు, బండారు జ్వాలా నరసింహం, అర్చక స్వాములు, వేద పండి తులు కారంచేటి నగేష్ కుమా ర్,కార్తీక్ శర్మల సంయుక్త ఆధ్వ ర్యంలో, చీరాలలో ఘనంగా సాగర హారతి నిర్వహించడం ప్రశంసనీయమని, భారత ధర్మ దేవత బిరుదాంకితులు, శ్రీ శైవ క్షేత్ర పిఠాధిపతులు, శ్రీ బ్రహ్మ చారి శివస్వామీజీ, నిర్వాహకు లను అభినందించారు. చీరాల వాడరేవు సముద్ర తీరంలో,ఆం జనేయస్వామి విగ్రహంఎదురు గా, పౌర్ణమి శనివారం సామూ హిక సాగర హారతి కార్యక్రమా న్ని, హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ్ డాక్టర్ తాడివలస దేవరాజు, బండారు జ్వాలా నరసింహం, అర్చక స్వాములు,వేద పండి తులు కారంచేటి నగేష్ కుమా ర్, కార్తీక్ శర్మ ల సంయుక్త ఆధ్వర్యంలో, అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించా రు. స్పటిక శివలింగానికి, పం చామృతాలతో అభిషేకం, మం త్ర పుష్పం, సామూహిక సాగర హారతి, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ముఖ్య అతిథిగా భారత ధర్మ దేవత బిరుదాంకితులు, గుం టూరుజిల్లా తాళ్ళాయపాలెం శ్రీ శైవ క్షేత్ర పిఠాధిపతులు, శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మచారి శివస్వామీజీ వా రు పాల్గొని, పంచామృత అభి షేకం చేసి,సాగర హారతి ఇచ్చా రు.ఈ సందర్భం గా శివస్వామీ జీ మాట్లాడుతూ,హిందూ చైత న్య వేదిక ఆధ్వర్యంలో, చీరాల లో ఘనంగా సాగర హారతి కా ర్యక్రమం నిర్వహిస్తున్నారని, హిందూ బంధువులు జనవరి 5న విజయవాడ లో జరిగే, హిందూ శంఖారావానికి హాజ రై, జయప్రదం చేయాలని పిలు పు నిచ్చారు. కార్యక్రమంలో పిక్కి నారాయణ, గురవయ్య రామకృష్ణ, వాడరేవు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, అర్చక స్వాములు, వేద పండి తులు కారంచేటి నగేష్ కుమా ర్, కార్తీక్ శర్మ, విట వెంకటేష్, కోటి గోపియాదవ్, రఘు,అం బటి మారుతి రామ్, వేద శ్రీ, శ్రీనివాస్ వుల్లగంటి, డాక్టర్ శ బరి గుప్త, లక్ష్మీ శ్రీనివాస్, భవా ని, శ్రీ మహాలక్ష్మి మహిళా భజ న బృంద సభ్యులు,వాడరేవు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

### కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో

# ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది... ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 14 :**

తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులకు శనివారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఎమ్మెల్యే నివాసంలోబహుమతి ప్రధానం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ఆరు నెలల తెలుగుదేశం పార్టీ పాలనలో సాధించిన ఘన విజయాలను, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూ మై టిడిపి యాప్ లో వస్తున్న కంటెంట్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అత్యధిక పాయింట్లు సంపాదించిన సోషల్ మీడియా యాక్టివిస్టులు 14 మందికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుండి వచ్చిన బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. బహుమతులు అందుకున్న సోషల్ మీడియా వారు తెలుగుదేశం పార్టీ కి ప్రతిపాటి పుల్లారావుకి అభినందనలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట శాసనసభ్యులు, ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందజేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న వారికి ప్రత్తిపాటి శు భాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ తరఫున వారి సేవలను సోషల్ మీడియాలో అందించి రాబోయే మరిన్ని రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి మెండుగా వున్నాయి

## ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు- ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 14:**

క్రీస్తు బోధనలు ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు దోహద పడతాయని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మండల కేంద్రం అయిన నాదెండ్ల లో రక్షణ క్రీస్తు మినిస్ట్రీస్,నాదెండ్ల వారి ఆధ్వర్యంలో దైవజనులు బోటుమంచి సాధు యోసేపు,మరియమ్మ ల మెమోరియల్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేసిన మత పెద్దలను వారు సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ,మీ అందరి సహకారంతోనే తాను శాసన సభ్యుడిని అయ్యానని తెలిపారు. ఈ కన్వెన్షన్ హాల్ ను ఎంతో బాగా నిర్మించారని, ఈ కమ్యూనిటీ హాలు అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్న, నావంతుగా పూర్తి సహకారం అందజేస్తానని వారు తెలియజేశారు. క్రీస్తు జన్మించిన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని క్రైస్తవ సోదరులందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రపంచంలోని చాలా దేశాలలో అత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రేపటి నుండి పలు గ్రామాలలో జరగబోయే సెమీ క్రిస్మస్ వేడుకలలో తాను పాల్గొననునట్లు వారు తెలిపారు. ఆ యేసు ప్రభువు ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కూడా ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, పార్టీ నేతలు నెల్లూరి సదాశివరావు, నల్లమోతు హరిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతన్నలు ఉన్నారని వైసిపి నాయకులకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 14:**

జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతన్నలకు మద్దతు ధర కోసం, పంట నష్టపరిహారం కోసం తెలుగుదేశం పార్టీ రోడ్డెక్కి నిరసనలు తెలియజేసే వరకు కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు కూడా రాని వైఎస్ఆర్సిపి నాయకులు,ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా పూర్తి కాకుండానే రైతు సోదరులకు ఏదో అన్యాయం జరుగుతుందంటూ రోడ్లెక్కడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.గడచిన అయిదేళ్లలో రైతన్నలకు కనీస పంట నష్టపరిహారం చెల్లించలేదు, గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదు, అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు క్రాప్ ఇన్సూరెన్స్ పై నిలదీస్తే, అప్పుడు ఆగమేఘాల మీద చెల్లించడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో హార్టికల్చర్ ని పూర్తిగా నిర్వీర్యం చేశారు.రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేకుండా చేశారని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.నాడు జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఒక్కొక్క రైతుకు కేవలం పదమూడున్నర వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు వేల రూపాయలు పోను మిగిలిన ఏడున్నర వెయ్యి మాత్రమే జగన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించి రైతులను మోసం చేసిందని వారు తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే రైతన్నలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, పంట కొనుగోలు చేసిన వెంటనే 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ఇవన్నీ ప్రతిపక్ష వైఎస్ఆర్సీపీ నేతలకు కనిపించకపోవడం దురదృష్టకరమని వారు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడమే కాకుండా,రైతన్నలకు ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని, రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అప్పులలో ముంచినా, అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రైతుల కోసం, రైతన్నల శ్రేయస్సు కోసం వడివడిగా అడుగులు వేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ,నిన్న రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన ధర్నా కార్యక్రమాన్ని ఖండిస్తూ ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడటం జరిగింది.

# ఒక్క రూపాయికే భోజనం ఏర్పాటు ప్రశంసనీయం

**- డిఎస్పీ ఎండి.మొయిన్**

**- 100 డ్రీమ్స్ సామాజిక సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం**

**- కరోనా విపత్కర పరిస్థితు ల్లో 100 డ్రీమ్స్ సేవలు చిర స్మరణీయం.**

**- సినీ హీరో గానే కాకుండా, నిజ జీవితంలో హీరో, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాని నేని కృష్ణ**















**వేటపాలెం, డిసెంబర్ 14,పెన్ పవర్**

సినిమాలో హీరో గానే కాకుండా, నిజ జీవితంలో కూ డా హీరో అనిపించుకుని, సా మాజిక సేవాదృక్పథంతో, జెట్టి సినిమా హీరో, టాలీవుడ్ సినీ యాక్టర్, 100 డ్రీమ్స్ ఫౌండేష న్ ఫౌండర్ అండ్ అధ్యక్షులు మానినేని కృష్ణ, తన ఫౌండేష న్ ద్వారా, పేదవారికి ఒక్కరూ పాయికే భోజనం, అందజేయ డం ప్రశంసనీయమని, డీఎస్పీ ఎండి మొయిన్, సినీ హీరో మానినేని కృష్ణను అభినందిం చారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం సెంట ర్లో, సంవత్సరం పాటు, ఒక్క రూపాయికే భోజనం అందజే సే,100 డ్రీమ్స్ అన్న సూక్తమ్ ఫుడ్ స్టాల్ ను, ముఖ్య అతిథి గా హాజరైన డిఎస్పీ ఎండి.మొ యిన్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ హీరో మాని నేని కృష్ణతో కలిసి, ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సినీ హీరో, 100 డ్రీమ్స్ ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాని నేని కృష్ణ మాట్లాడుతూ,ప్రము ఖ స్వచ్ఛంద సేవా సంస్థ 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో,అన్న సూక్తమ్ ఫుడ్ స్టాల్ పేరిట, మరో బృహత్తర కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టి, 2020 కరోనా సమయంలో పేదలకు నిత్యాన్నదానం చేసి, సుమారు 58వేల మందికి పైగా అన్నార్తులకు భోజనాలు అంద జేసి, రికార్డు సృష్టించామని, త మ పయనం ఇంతటితో ముగి సిపోలేదనిచాటుతూ,చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రంలో, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి, ఒక్క రూపాయికే రోజూ 25 మందికి రుచి, శుచితో కూ డిన భోజనం నిరంతరాయంగా అందిస్తున్నామన్నారు. ఆంధ్రు ల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఆదర్శంతో, అన్న సూక్తమ్ ఫు డ్ స్టాల్స్ ని ప్రముఖ నగరాల్లో విస్తరించాలని నిర్ణయించామ ని, అందులో భాగంగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వేటపాలెం మండలం లో, అన్న సూక్తమ్ ఫుడ్ స్టాల్ ని ఏర్పాటు చేసి, పేదలకు రూ.1 కే భోజనం అందజేయాలని నిర్ణయించి, స్టాల్ ను ప్రారంభించడం జరి గిందన్నారు. గౌరవ అతిథులు గా జెట్టి సినిమా డైరెక్టర్ పిచ్చు క సుబ్రహ్మణ్యం, ప్రముఖ సం ఘ సేవకులు, పట్టభద్రుల సం ఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రముఖ సీనియ ర్ నేత నాసిక వీరభద్రయ్య, దే వాంగ కార్పోరేషన్ మాజీ చైర్మ న్ బీరక సురేంద్ర, చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌర వ రమేష్ బాబు, చీరాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షు లు కర్నేటి రవి, న్యాయవాది ఐ.గోపాల కృష్ణమూర్తి తదితర ప్రముఖులుహాజరై,100 డ్రీమ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్ని అభినందిం చారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి కృషి చేసి న మిత్రులకు, బంధువులకు, సహకరించిన ప్రభుత్వ అధికా రులు, మీడియా ప్రతినిధుల కు, 100డ్రీమ్స్ సంస్థ అధినేత మానినేని కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.




## గిద్దలూరు,రాచర్ల మండలాల

# సాగునీటి సంఘాల చైర్మన్లు

**గిద్దలూరు, పెన్ పవర్, డిసెంబరు 14**

శనివారంనాడు నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా ప్రాదేశికాల సభ్యులు, ఛైర్మన్ పదవులన్నీ కూటమి పార్టీలు ( తెలుగుదేశం, జనసేన, బిజెపి) బలపరచిన అభ్యర్థులే ఏకగ్రీవంగా వశం చేసుకున్నారు. గిద్దలూరు మండలం నల్లగట్ల చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా ముక్కర శ్రీనివాసరెడ్డి,కొత్తకోట భవానీ చెరువు జంగాల గురువయ్య, అంబవరం గుర్రెడ్డి చెరువు వి. సి హెచ్ అల్లూరయ్య, వెల్లుపల్లె అంకాల స్వామిరంగయ్య, ఉయ్యాలవాడ పాపిరెడ్డి నారాయణ రెడ్డి,గడికోట కసినేని పెద్ద ఓబులేసు,ఓబుళాపురం ఇస్లావత్ గోపాల్ నాయక్,చట్రెడ్డిపల్లె సుంకిరెడ్డి చెరువు ఎస్. శ్రీనివాసరెడ్డి,కంచిపల్లె పోతుగంటి పెద్ద వెంకటేశ్వర్లు, కె.ఎస్ పల్లె బొమ్మినేని సుబ్బయ్య,ముండ్లపాడు నల్లగట్ల వెంకట నరసయ్య, ముండ్లపాడు ఎనుములేరురిజర్వాయర్/గుండ్లమోటు రెక్కల లక్ష్మీనారాయణ రెడ్డి,బురుజుపల్లె కొత్త చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా కసీదు కాశీరావు ఎన్నికయ్యారు. రాచర్ల మండలంలో యడవల్లి పెద్ద చెరువుకు మార్కాపురం ఉమామహేశ్వరి,యడవల్లి చిన్న చెరువు భవనం రంగారెడ్డి,గుడిమెట్ట కొప్పుల వెంకట స్వామి,పాలకవీడు సర్కారీ పెద్ద చెరువు భూపని చిన్న సుబ్బయ్య, అనుములవీడు గంగమ్మ చెరువు పాలుగుళ్ళ నారాయణ రెడ్డి,అనుములపల్లి పోతంశెట్టి శ్రీలక్ష్మి,ఆరవీటికోట రాయల చెరువు పోతిరెడ్డి జయలక్ష్మి, జె.పి చెరువు చైర్మన్ గా పసుపులేటి పెద్ద జమాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## పంచాయతీ సర్పంచ్‌ను అడ్డుకున్న పోలీస్ కానిస్టేబుల్ ?

## ఇద్దరిమధ్య తీవ్ర వాగ్వివాదం!



**పలమనేరు డిసెంబరు 14,(పెన్ పవర్)**

గంగవరం మండలం లోని మామడుగు పంచాయతీ నందు శనివారం సర్పంచ్ భాస్కర్ రెడ్డిని ఓపోలీసు కానిస్టేబుల్ పంచాయతీ సచివాలయంలోకి రానీయకుండా అడ్డుకోవడమే కాకుండా ఒకానొక దశలో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ..మండలం లో నీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సర్పంచ్ సచివాలయంలోకి వస్తుండగా అక్కడే ఉన్న విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అడ్డుకొని లోపలకు వెళ్లరాదని చెప్పారు.దీంతో సర్పంచ్ మాట్లాడుతూ.. నన్ను ఈ పంచాయతీ ప్రజలు ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించారు.అలాంటిది నేను రావడానికి అనుమతి కావాలా? అని అనడంతో,మీరు సర్పంచ్ అయితే ఏమి? అనుమతి లేదు అనడంతో,మాటా మాటా పెరిగి ఇద్దరి మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది.మాటల్లో నువ్వు సర్పంచ్ ఐతే బోర్డు ఏమైనా ఉందా అంటూ కానిస్టేబుల్ అనడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఎన్నికల అధికారి,మండల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత లు అక్కడకు చేరుకుని ఇరువురికి సర్దిచెప్పి శాంతపరచడంతో వివాదం సద్దుమణిగింది.

**సర్పంచ్ ను అడ్డుకోవడం సరికాదు!**

పోలీసు కానిస్టేబుల్ మామడుగు సర్పంచ్ భాస్కర్ రెడ్డిని సచివాలయంలోకి రానీయకుండా అడ్డుకోవడం,పైగా అమర్యాదగా మాట్లాడడం,అదేవిధంగా పోలీసులు తమ విధి నిర్వహణలో ఎవరు ఏమిటని తెలుసుకోకుండా ఏక వచనంతో సంభోదిస్తూ దురుసుగా ప్రవర్తించడ మేమిటని స్థానికులు అంటున్నారు.శనివారం నీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ముందస్తుగా స్థానిక ప్రజాప్రతినిధుల వివరాలు చెప్పి ఉంటే ఇటువంటి దురదృష్టకర సంఘటన జరిగి ఉండేది కాదని పలువురు ఆరోపించారు.

# అక్రమ నిర్మాణాలపై కన్నెర్ర




**తొలగింపునకు మున్సిపల్ అధికారుల చర్యలు అడ్డుకుని మాజీ ఎమ్మెల్యే బియ్యం వీరంగం**
**అధికారులపై గుండా గిరి..**
**బూతు పురాణం**
**అధికారంలోకి వస్తాం ఒక్క ఇల్లు కూడా ఉండనీయనంటూ బెదిరింపులు.!**
**మాజీ ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ పట్టణ ప్రజలు**





**శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 14**


ఆయన శ్రీకాళహస్తి తాజా మాజీ ఎమ్మెల్యే... ఐదేళ్ల పాటు అధికార అండతో ఈయన గారు చేసిన ఘనకార్యాలు అన్ని ఇన్ని కావు.. శనివారం ఈయన అనుచరుడు నది బఫర్ జోన్‌లో చేపట్టిన ఆక్రమణ నిర్మాణాన్ని తొలగించేందుకు అధికారులు వెళితే ఈయన గారు చేసిన గుండాగిరి చూస్తే ప్రజలంతా ముక్కున వేలువేసుకోవాల్సిందే.. శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ఒడ్డున బఫర్ జోన్ స్థలంలో తన అనుచరుడు అప్పట్లో దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. ఇక్కడ అక్రమ కట్టడాలను కూల్చడానికి వస్తే ఆయన తన అనుచరులను వెంట వేసుకుని అక్కడ వీరంగం సృష్టించాడు. శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణముఖి నదికి రెండు వైపులా కరకట్ట ఉంది. ఓ వైపు దేవస్థానం ఫ్లడ్‌వాల్ నిర్మించగా మరో వైపు ప్రాంతంలో రోడ్డు నిర్మాణం ఉంది. అంతేకాకుండా దేవస్థానికి చెందిన కోట్లాది రూపాయిల విలువైన స్థలం కూడా ఆనకట్ట పక్కనే ఉంది. సర్వే నెంబర్ 218 ప్రకారం ఇక్కడ 60 అడుగుల రోడ్డు ఉండాల్సి ఉంది. నిబంధనల ప్రకారం కరకట్ట ఆనుకుని బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదు. కానీ ఇక్కడ మాజీ ఎమ్మెల్యే పెద్ద అనుచరుడి ప్రైవేటు అతిథిగృహం ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే అనుచరుడు నది కరకట్ట ఆనుకుని దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. కట్ట ఆనుకునే ఏకంగా ప్రహరి నిర్మాణం కూడా చేపట్టేశారు. ఈ ప్రైవేటు అతిథిగృహంలోనే మాజీ ఎమ్మెల్యేతో పాటు, ఆయన బావమరిది సెటిల్‌మెంట్లు చేస్తుంటారని అప్పట్లో వినికిడి. ఇక్కడ నుంచే అన్ని ఆయన నడిపిస్తుంటారనే ఆరోపణలున్నాయి. ఐదేళ్ల అధికారంలో ఆయన అనుచరుడు నది ఆనుకుని తన సామ్రాజ్యాన్ని పూర్తిగా విస్తరించాడు. అది ఏ స్థాయికి కంటే బఫర్ జోన్ దాటి నిర్మాణాలు చేపట్టేలా.. కరకట్టకు ఆనుకుని ఏకంగా ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టి వసతి గృహాన్ని విస్తరించాడు. వచ్చే వారి కోసం సుందరీకరణ చేపట్టి కార్లు లోపల ఉండేందుకు నిర్మాణాలు చేపట్టినట్లు చూసిన ఎవరికైనా ఇటే అర్థమైపోతుంది. అప్పట్లో ఈ నిర్మాణాలపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా అధికారం అండతో ఈ ప్రాంతం వైపు ఒక్క అధికారిని కూడా అడుగుపెట్టనీయలేదు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే ఇదే వసతి గృహానికి తీసుకు వచ్చి వారిని చావబాది పంపిన ఘటనలు కూడా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.! అయితే కూటమి ప్రభుత్వ రావడంతో రాజీవ్‌నగర్‌లో భూ ఆక్రమణలు, కబ్జాలపై దృష్టి పెట్టింది. దీనికితోడు ప్రజల నుంచి భారీ స్థాయిలో ఫిర్యాదులు రావడంతో రాజీవ్‌నగర్‌లో ఇటీవల అక్రమ కట్టడాలను, నిర్మాణాలను తొలగించారు. అలాగే దేవస్థానం ప్రాంతంలో ఇటీవల రోడ్డు పైకి వచ్చిన వాటిని జేసీబీలతో తీయించారు. నది కరకట్ట వద్ద కూడా బఫర్ జోన్‌లో నిర్మించిన గోడతో పాటు, దేవస్థాన స్థలంలో చేపట్టిన ఆక్రమణలను తొలగింపు కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శనివారం ఆక్రమణల చోటుకు వచ్చి తొలగింపు ప్రారంభించారు.

**మాజీ ఎమ్మెల్యే వీరంగం ..:** తన అనుచరుడి నిర్మాణాలు తొలగిస్తున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తన తనయుడు, అనుచరులు, మందిమార్బలంతో సంఘటన స్థలం వద్దకు వచ్చి హంగామా సృష్టించాడు. తొలగిస్తున్న జేసీబీ పైకి వెళ్లి వాహన డ్రైవర్‌ను బెదిరించి దానికి అడ్డంగా కూర్చుని ఎవరొస్తాడో రండి రా.. తెల్చుకుందామంటూ సవాళ్లు విసిరాడు. తన శవాన్ని కదిలించాకే నిర్మాణాలను తొలగించాలంటూ భయభ్రాంతులకు గురిచేశాడు. అధికారులను పత్రికలలో రాయాలేని విధంగా బండబూతులు తిడుతూ వీరంగం సృష్టించాడు. ఎంత దమ్ముంటే మా జోలికి వస్తారు.. మీ అందరి అంతు చూస్తా.. అందర్ని జైలుకు పంపిస్తా.. ఎవరూ ఉద్యోగం చేయలేరు.. నోటీసు ఎందుకు ఇవ్వలేదని, ఇవ్వకుండా ఎలా తొలగిస్తారంటూ నోటికి వచ్చినట్లు అధికారులను మాట్లాడటమే కాకుండా దీనికి సంబంధించిన అధికారులందర్ని జైలుకు పంపుతా.. అంటూ ఆవేశంతో ఊగిపోయాడు. . తన అనుచరులందర్ని వెంట పెట్టుకుని గంటల పాటు అక్కడ వీరంగం సృష్టించాడు. అధికారులు ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సంఘటన స్థలంకు వచ్చి అక్కడ నిర్మాణం చేపట్టిన వైకాపా అనుచరుడికి అక్రమణ గురించి తెలియజేశాడు. బఫర్ జోన్‌లో కబ్జాలకు పాల్పడ్డారని అందుకే తొలగిస్తానమంటూ కమిషనర్ వారికి తెల్చిచెప్పాడు. తమకు నోటీసు ఇవ్వలేదని నోటీసు ఇస్తే సమాధానం చెప్పతామని జేసీబీలతో వస్తే చూస్తూ ఊరుకోబోమని చెప్పడంతో ఆయన విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.

**శ్రీకాళహస్తిలో అందరి ఇళ్లు తొలగిస్తా.. :** మా నిర్మాణం జోలికి వచ్చి కూల్చివేస్తే శ్రీకాళహస్తిలో ఒక్క ఇళ్లు కూడా ఉండనీయకుండా చేస్తాను. అందరి ఇళ్లు కూల్చేస్తా... ఇదీ మాజీ ఎమ్మెల్యే శనివారం అందరి ముందు చేసిన బెదిరింపులు నోటికి ఏది పడితే అది మాట్లాడి ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయినా ఆయనలో ఇంకా మార్పు కనిపించడం లేదని పలువురు నాయకులు, ప్రజలు అంటున్నారు. శ్రీకాళహస్తిలో కట్టిన కట్టడాలన్ని అక్రమమేనని అందరి ఇళ్లు తొలగిస్తానంటూ మాట్లాడంపై ఇటు ప్రతిపక్షాలు, అధికారపక్షం తీవ్రస్థాయిలో మండిపడింది. ఆయన మాటలు వెన్నిక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. ఆయన ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి ప్రజలందరివి ఆక్రమణలే అంటే ఎలాగంటూ పలువురు ప్రశ్నించారు. అందరవి సక్రమంగానే ఉన్నాయని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ ఆయనకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఐదేళ్లలో కాలంలో దోచేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టింది కాకుండా, అందరి ఇళ్లు కూల్చేస్తామని బెదిరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఎక్కడా ఎవరూ ఆక్రమణలకు పాల్పడలేదని అలా ఉంటే అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారని నోటికి వచ్చింది మాట్లాడితే ఎవరూ ఊరుకోరని ఈ సందర్భంగా పలువురు ఆయను హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లతో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు భేటీ







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 14**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లతో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు,మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్ శనివారం భేటీ కావడం జరిగింది. చంద్రబాబు నాయుడుని కార్యాలయంలో కలిసి శ్రీ కాళహస్తి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంత నారా లోకేష్ నీ వారి స్వగృహంలో కలవడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలిపై చర్చించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు మండలంలో ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

**9 మైనర్ ఇరిగేషన్ చెరువుల సాగునీటి సంఘాల కు శనివారం జరిగిన ఎన్నికలు.**


**ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రాదేశిక సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులు.**

**తాటిచెర్లలో శనివారం తెల్లవారుజామున ఏర్పడిన కొంత ఉద్రిక్తత.**

**కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ చొరవతో సద్దుమణిగిన వివాదం**

**రెడ్డి చర్ల 2 సాగునీటి సంఘానికి జరిగిన ఎన్నికలలో 4,5 ప్రాదేశికాలకు జరగని ఎన్నికలు.**

**ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంత వాతావరణంలో ముగియటంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు.**





**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 14**

కొమరోలు మండలంలోని తొమ్మిది మైనర్ ఇరిగేషన్ చెరువుల సాగునీటి సంఘాల కు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగగా ప్రాదేశిక సభ్యులు అధ్యక్ష ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొమరోలు కు చెందిన దామెర్ల చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా గోడి శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కూరాకు చిన్న బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . పరదేశిక సభ్యులుగా మొర్రి సుబ్బ లక్ష్మమ్మ, మజ్జారి వెంకట చంద్రుడు, కూదామంద్ సాహెబ్ ,అంబారపు రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారని ఎలక్షన్ ఆఫీసర్ పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య తెలిపారు .కొమరోలు పడిదప్ప చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా వీరం రెడ్డి శివరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సత్వేలి లూద్రా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాదేశిక సభ్యులుగా ఉమ్మడి రమణయ్య, యాగంటి పాపయ్య, పోకా రమణయ్య ,సూరా లక్ష్మీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఆర్డబ్ల్యు ఎస్ ఏ ఈ శ్రీనివాసరావు తెలిపారు. రాజుపాలెం దశ బంధం చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా షేక్ ఖాజాపీర, ఉపాధ్యక్షులుగా పగడాల లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాదేశిక సభ్యులుగా ఉప్పు వెంకట సుబ్బమ్మ ,దద్దనాల దమ్ము కొండయ్య ,పఠాన్ హుస్సేన్ పీరా, పటాన్ సుభాన్ ఖాన్ ఎన్నికయ్యారు. పుల్లారెడ్డి పల్లె కు చెందిన గో చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా దప్పిడి శ్రీనివాసరెడ్డి ,ఉపాధ్యక్షులుగా ఎడమ కంటి అరుణకుమారి , ఎన్నికయ్యారు .ప్రాదేశిక సభ్యులుగా పసుపులేటి సుబ్బమ్మ, సోడా బ్రహ్మానంద రెడ్డి, దప్పిలి లక్ష్మీ, దప్పిలి రమణారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. ఎడమ కళ్ళు కృష్ణంరాజు చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా సయ్యద్ ఖాసిం పీరా, ఉపాధ్యక్షులుగా ఉమ్మడి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాదేశిక సభ్యులుగా గడ్డం లక్ష్మీదేవి ,కానాల కొండారెడ్డి ,పోలేబోయిన రామయ్య, మేకల సరస్వతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎంఈఓ 2. బొర్ర వెంకటరత్నం తెలిపారు. అదే గ్రామానికి చెందిన రావి చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా బొమ్మిరెడ్డి బాలకొండ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా గోపవరం సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ప్రాదేశిక సభ్యులుగా బొంత వెంకటసుబ్బారెడ్డి ,బొంత రమణారెడ్డి ,నుసుమ్ పత్తయ్య, అంచులు అన్నమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కొమరోలు విద్యాశాఖ అధికారి 1 కే వెంకటేశ్వర్లు తెలిపారు. రెడ్డి చర్ల కు చెందిన రెడ్డి చర్ల చెరువు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా పోలే బోయిన మద్దిలేటి, ఉపాధ్యక్షులుగా అంబవరపు జనార్దన్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ప్రాదేశిక సభ్యులుగా రెడ్డి చర్ల వెంకటేశ్వరరాజు ,అమ్మవరపు భాస్కర్ రెడ్డి ,జల్లి రషీదాభి ,వర్ర వీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి బ్రహ్మయ్య, అసిస్టెంట్ ఎన్నికల అధికారి జమాల్ తెలిపారు. రెడ్డి చర్ల రెండు పోసుపల్లి సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా బొంత వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎత్తపు రమణారెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాదేశిక సభ్యులుగా కలగొట్ల నడిపి గురవయ్య, కలగొట్ల చిన్న పీరయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, అయితే 4,5 ప్రాదేశికాలకు ఎన్నికలు జరగలేదని అసిస్టెంట్ ఎన్నికల అధికారి కటారు రమణ తెలిపారు. తాటిచెర్లకు చెందిన తాడేమ్మ వారి చెరువు ఆయకట్టు సంఘానికి అధ్యక్షులుగా కోట శివకాశి రెడ్డి ,ఉపాధ్యక్షులుగా సంసాని కాశీ రావు ఎగగ్రీవంగా ఎన్నికయ్యారు, ప్రాదేశిక సభ్యులుగా బోనేని రవి, మేకల రంగమ్మ ,బోగోలు చిన్న పుల్లయ్య, బోనేని వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు .అయితే తాటిచెర్ల గ్రామంలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం తెల్లవారుజామున కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ కు ఫిర్యాదు చేశారు .ఎస్సై చొరవతో వివాదం సద్దుమణిగి ఆ గ్రామానికి చెందిన తాడేమ్మ చెరువు సాగునీటి సంఘానికి జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని తొమ్మిది సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఎకగ్రీవంగా, ప్రశాంత వాతావరణంలో ముగియటం పట్ల మండల అధికారులు సిబ్బంది ప్రజలు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.

## గత 7నెలలుగా బిసి వసతి గృహాల డైట్ బిల్లులు చెల్లింపు లేదు

**ఆందోళనలో వసతి గృహ సంక్షేమాధికారులు**

**బిల్లుల చెల్లింపు లేకపోతే**

**ఎక్కడినుంచి తెచ్చి పిల్లల కు పెట్టాలి**

**అసలే ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి**



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 14**

జిల్లాలోని బిసి వసతి గృహాలకు బోర్డర్స్ మెస్ చార్జీల క్రింద చెల్లించే డైట్ బిల్లులు 2024 జూన్ నుంచి అంటే 7 నెలల కు చెల్లింపు జరగలేదు . దాంతో వసతి గృహ సంకేమాధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతవరకు బెడ్జెట్ కేటాయింపులు కూడా జరగలేదని వసతి గృహ సంక్షేమాధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామంతా ఏ నెలకు ఆనెల బిల్లులు చేసి ట్రెజరీల్లో సమర్పించామని , ఆబిల్లులన్ని సి ఎఫ్ ఎం ఎస్ లో పెండింగ్ లో ఉన్నాయని అంటున్నారు . ఇది ఇలా ఉండగా నిత్యావసర వస్తువుల ధరలు మండి పోతున్నాయని, బిల్లులు సకాలంలో తమకు చెల్లించక పోతే ఎక్కడి నుంచి తెచ్చి పెట్టాలని ఎచ్ డబ్ల్యూ ఓ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాల్లో ఖర్చులు కూడా అట్లే వస్తుంటాయని, పిల్లకు ఆరోగ్యం సరి లేక పోయినా , బల్బులు , బ్లీ చింగ్, ఫైనాయిల్ తదితరాలు ఎన్నో కొనాల్సిన పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. 7 నెలలుగా బిల్లుల చెల్లింపు లేకపోవటంతో వెండర్స్ కూడా సరుకుల ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారని , ఫలితంగా ఇబ్బందులు పడకతప్పటం లేదని వాపోతున్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం డైట్ బిల్లులకు బడ్జెట్ కేటాయించి నిధులు విడుదల చేయాలని ఎచ్ డబ్ల్యూ ఓలు కోరుతున్నారు.

## 30 మంది పేద మహిళలకు 30,000 రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులు పంపిణీ

**ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం.**

**కొమరోలు లోని ఎస్వీబీఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగుట్ల పెద్ద గురువయ్య అందించిన ఆర్థిక సహాయం.**

**కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలో సేవా కార్యక్రమం.**

**ముఖ్య అతిథిగా పాల్గొని నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగొట్ల గురువయ్య.**







**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 14**

క్రైస్తవ పేదలు, నిరుపేదలు కూడా క్రిస్మస్ పర్వదినాన్ని సంతోషంగా ఘనంగా జరుపుకోవాలని ఆశయంతో పాటు ,ఇతర కులాలకు చెందిన పేదలు కూడా సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో కొమరోలు లోని ఎస్వీబీఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగొట్ల గురువయ్య సహకారంతో కవలకుంట్ల గ్రామంలో శనివారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కొమరోలు మండలానికి చెందిన ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య ఆధ్వర్యంలో కొమరోలు మండలం తో పాటు కడప, నంద్యాల తదితర జిల్లాలలోని గ్రామాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా అనేక మంది పేదలకు ,వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలోని 30 మంది పేదలకు నిత్యవసర వస్తువులు అందించాలని నిర్ణయించగా, అందుకు కొమరోలు లోని ఎస్ వి బి ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగొట్ల గురువయ్య ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆయన చేసిన ఆర్థిక సహాయంతో 30000 విలువతో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేశారు. శనివారం కవలకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య అధ్యక్షత వహించగా, ఎస్వీబీఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కలగోట్ల గురువయ్య, కొమరోలు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కలగొట్ల చిన్న గురవయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి వేయి రూపాయల విలువ చేసే నిత్యవసర వస్తువులను 30 కుటుంబాల వారికి పంపిణీ చేశారు. ఆ మేరకు పేదలు డాక్టర్ బిజ్జం నరసయ్య తో పాటు దాతలు కలగొట్ల గురువయ్య ,కలగొట్ట చిన్న గురువయ్య లకు ధన్యవాదాలు తెలిపారు. ఆ సందర్భంగా పెద్ద గురువయ్య మాట్లాడుతూ, కులమతాలకతీతంగా పేదరికంతో ఇబ్బంది పడకుండా పేదలందరూ సంతోషంగా సుఖ జీవనం సాగించాలనే ఆలోచనతో పేదలు నిరుపేదలు, వితంతువులు, వికలాంగులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు .మానవసేవ మాధవసేవ అనే మదర్ తెరిసా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం నరసయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లాతో పాటు పొరుగు జిల్లాలోని గ్రామాలలో కూడా తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేద, నిరుపేదలకు నిత్యవసర వస్తువులు, వృద్ధులకు దుప్పట్లు పేద విద్యార్థులకు ట్యూషన్లు అందించడమే కాకుండా, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో దాతలు కొలగొట్ల గురువయ్య, చిన్న గురవయ్య కసినేపల్లి అంగన్వాడి కార్యకర్త దీవెనమ్మ, సామాజిక కార్యకర్తలు సోలోహన్ ఫ్రాన్సిస్ తోపాటు కవలకుంట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల ఎన్నిక






**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 14**

అంక భూపాలపురం గ్రామంలో సాగునీటి సంఘాల వినియోగదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా పెగడ మాల్యాద్రి, వైస్ చైర్మన్ గా బోడా పెద్ద బాల కొండమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెగడ పెద్ద మాలకొండయ్య, పెగడ పెద్ద మాల్యాద్రి, పెగడ ఆదినారాయణ ,పంది వరలక్ష్మమ్మ మెంబెర్స్ గా ఎన్నుకోబడ్డారు. చైర్మన్ మరియు వైస్ చైర్మన్, టి సి మెంబర్స్ కి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంక భూపాలపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పెగడ మోహన్ కుమార్, బక్కమంతల మాలాద్రి, మంగి సురేష్, పిన్నికి శివయ్య, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘం ఎన్నికలు

**గిద్దలూరు నియోజకవర్గంలో**

**సాగునీటి సంఘాలన్ని టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవం**




**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 14**

గిద్దలూరు నియోజకవర్గంలో నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని మొత్తం 51 స్థానాల్లో సాగునీటి సంఘం చైర్మన్లుగా, వైస్ చైర్మన్లుగా తెలుగుదేశం పార్టీకీ చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన సాగునీటి సంఘం చైర్మన్లను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియచేశారు. శనివారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని సాగునీటి సంఘం చైర్మన్లు, వైస్ చైర్మన్లు తెలుగుదేశం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

## ఆరు సాగునీటి సంఘాలు టిడిపి కైవసం ఎన్నికలు అన్ని ఏకగ్రీవమే

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగోండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 14**

యర్రగొండపాలెం మండలంలో శనివారం జరిగిన ఆరు సాగు నీటి సంఘాల ఎన్నికలలో తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా స్దానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. సాగునీటి సంఘ ఎన్నికలలో గెలుపొందిన వారు కార్యలయంలో నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతు తమకు అందిన పదవి తమకు బాధ్యత పెంచుతుందని,తమ తమ సాగునీటి సంఘాల అభివృద్ధికి కృషిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారికి అభినందనలు తెలిపారు. యర్రగోండపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులుగా కొప్పర్తి వెంకటరెడ్డి,ఉపాధ్యక్షులుగా ఆముదం గంగిరెడ్డి. మురారిపల్లి నీటి సంఘ అధ్యక్షుడిగా బాష్యం లక్ష్మి రెడ్డి, ఉపాధ్యక్షులుగా కైపు వెంకట రెడ్డి .వెంకటాద్రిపాలెం నీటి సంఘ అధ్యక్షులుగా బోడ చెన్న వీరయ్య, ఉపాధ్యక్షులుగా దూదేకుల బాదుల్లా .అమానిగుడిపాడు నీటి సంఘ అధ్యక్షులుగా పుచ్చకాయల చిన్న అంకయ్య, ఉపాధ్యక్షులుగా ఒంటేరు రాజయ్య .కొలుకుల నీటి సంఘ అధ్యక్షులుగా కర్రె నరసమ్మ, ఉపాధ్యక్షులుగా గల్లా బాదరయ్య ,గంగాపాలెం నీటి సంఘ అధ్యక్షులుగా మాగులూరి బక్కయ్య, ఉపాధ్యక్షులుగా తోట గురు వర్ధనిలు ఎన్నికయ్యారు.



# అయ్యప్ప భక్తులకు సద్ది కార్యక్రమంలో బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 14**

గిద్దలూరు పట్టణానికి చెందిన టి డి పి నాయకులు ఎల్లా శ్రీనివాసులు మాజీ బలిజ సంఘం నాయకులు అయ్యప్ప భక్తుల కు శనివారం ఏర్పాటు చేసిన సద్ది కార్య క్రమం లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, టి డి పి నాయకులు ఎల్లా ఉదయ్ కిరణ్,ఎల్లా రఘు వంశీ,పసుపులేటి శ్రీనివాసులు(బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి),నర్శి రెడ్డి,అబ్బు ఓబయ్య,రఘుపతి మోహన్ నరసింహ యాదవ్ పలువురు నాయకులు ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు అసెంబ్లీ ప్రజల కు అయ్యప్ప స్వామి అనుగ్రహము తో పాడి పంటలు బాగా పండాలని అన్ని విధాల స్వామి అనుగ్రహం ఎల్ల వేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# వైభవంగా శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు




**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, డిసెంబర్ 14**

పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను ఆలయ కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీదత్తాత్రేయ స్వామి వారికి పంచామృత అభిషేకములు, సామూహిక ప్రత్యేక పూజలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదలను పంపిణీ చేశారు. పూజా కార్యక్రమములో ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డా. కనమర్లపూడి మల్లికార్జున రావు, అనంతలక్ష్మి దంపతులు 100 మంది మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. పూజ కార్యక్రమాలను ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసీ చెంచులు, ఈర్ల గురవయ్య, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పరిరక్షించారు.

# ఈ నెల 17న ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం

**విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 14**

డిసెంబర్ 17 న పెన్షనర్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘము అధ్యక్షులు గోటికె రవీంద్ర నాథ్ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా 1948 సంవత్సరం లో జన్మించి ఉద్యోగం చేసి విశ్రాంతి తీసుకుంటున్న పెన్షనర్లను ఘనంగా సన్మానించ నున్నట్లు తెలిపారు. పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు పెన్షనర్లు పెన్షన్ దినోత్సవం ను జయప్రదం చేయాలన్నారు.

# దాదినేడి చైర్మన్‌గా పసుపులేటి

**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 14**

చుండి దాదినేడు చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా చిన్నమ్మ పాలెం గ్రామానికి చెందిన పసుపులేటి జయరాం ను ,చుండి గ్రామానికి చెందిన కామినేని వీరయ్య వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు. టి. సి మెంబర్లుగా చెరువుపల్లి మల్లికార్జున, మీనుగ మాల్యాద్రి ,ఎర్ర రెడ్డిపాలెం నరసింహ, కల్లగుంట నరసింహ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి మాల్యాద్రి, సాంబయ్య,తిరుమల శెట్టి కోటేశ్వరరావు చెరువుపల్లి. అనిల్ తెలుగుదేశం కార్యకర్తలు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



## బేస్తవారిపేట మండలంలోని

# సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం









**బేస్తవారిపేట,పెన్ పవర్ డిసెంబర్ 14:**

బేస్తవారి పేట మండలంలోని ఎనిమిది సాగునీటి చెరువుల సంఘాలకు అధ్యక్షులుగా టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం నామినేషన్ స్వీకరణ చేపట్టారు.నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారులకు మండలంలోని ఎనిమిది ఆయకట్టు సంఘాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని జెన్ని వారిపల్లి చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులుగా మండ్ల మహేంద్ర బాబు, జేపీకె పురం చెరువు ఆయకట్టు అధ్యక్షుడిగా జలపాటి శ్రీరంగం, పిటికాయగుళ్ళ పెద్ద చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షురాలుగా నర్రా రంగ లక్ష్మమ్మ , ఖాజీ పురం ఓసూరమ్మ చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడిగా పూనూరు జగన్మోహన్ రెడ్డి, మోక్షగుండం చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడిగా కొండసాని



గురువారెడ్డి, పూసలపాడు చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడిగా ఏకుల పెద్ద వెంకటరెడ్డి, మల్లాపురం చెరువు సాగునీటి అధ్యక్షుడిగా అంగిరేకుల కోటేశ్వరరావు, పాపాయి పల్లె ఆయకట్టు సంఘం అధ్యక్షురాలిగా శ్రీరామ్ సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.సాగునీటి అధ్యక్షులుగా ఎన్నికైన వీరికి ఎన్నికల అధికారులు ఎన్నిక పత్రాలను అందజేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కంభం సీఐ మల్లికార్జునరావు, బేస్తవారిపేట ఎస్ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి గ్రామాల్లో తిరిగి పర్యవేక్షించారు. సాగునీటి సంఘం అధ్యక్షులు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేందుకు కృషి చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డికి మరియు ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేయూత మిత్రమండలి ఆధ్వర్యంలో

# 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

***370 మంది విద్యార్థుల విద్యార్థులు హాజరు***

**బేస్తవారిపేట, పెన్ పవర్ డిసెంబర్ 14**

చేయూత మిత్ర మండలి బేస్తవారిపేట వారి ఆధ్వర్యంలో బేస్తవారిపేట, కంభం మరియు తర్లుపాడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు శనివారం 3 పరీక్షా కేంద్రాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ పరీక్ష కు తర్లుపాడు ఉన్నత పాఠశాల నందు 155 మంది,కంభం బాలికల ఉన్నత పాఠశాల నందు 115 మంది మరియు బేస్తవారిపేట బాలికల ఉన్నత పాఠశాల నందు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు.మొత్తంగా 370 మంది ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షకు హాజరయ్యారు. తర్లుపాడు ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ ప్రశ్నపత్రాలను విడుదల చేశారు.చేయూత మిత్ర మండలి యొక్క సేవలు అభినందనీయం అని ప్రశంసించారు.మండల స్థాయిలో ప్రతిభ చూపిన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ 3000, రూ 2000, రూ 1000 నగదు బహుమతులు ఈ నెల 29 వ తేదీన చేయూత మిత్ర మండలి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. తర్లుపాడు మండల విజేతలకు దూదేకుల నబి, బేస్తవారిపేట మండల విజేతలకు కర్నాటి గౌరీ కృష్ణారెడ్డి ,కంభం




మండల విజేతలకు కర్నాటి గిరీష్ రెడ్డి నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు పలువురు ఉపాధ్యాయులు ,గత 10 సంవత్సరాలుగా చేయూత మిత్ర మండలి చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేయూత మిత్ర మండలి సభ్యులు నబి,వేంకటేశ్వర రెడ్డి,రవీంద్ర, ప్రసాద్,రామమోహన్ రావు,సుబ్రమణ్యం,రామచంద్ర మరియు కాసింవలి పాల్గొన్నారు.

# 13నీటి సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవం

## 13 నీటి సంఘాల అధ్యక్షులుగా కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 14**

పుల్లల చెరువు మండలంలో 13సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహణ ప్రశాంతంగా ముగిశాయి.మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తహశిల్దార్ బాల కిషోర్, డిప్యూటీ తహశిల్దార్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగు నీటి సంఘ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలంలో కేంద్రం నీటి సంఘాల నిర్వహణ ఎన్నికలలో 6 టీసీలకు గాను 6 మంది మాత్రమే నామినేషన్ వేయడంతో 6 మంది టీసీ సభ్యులను ఏకగ్రీవంగా ప్రకటించారు.సభ్యులందరూ కలిసి అధ్యక్షుడీగా కొలకలూరి కుమార్‌ని, ఉపాధ్యక్షుడిగా కొండ హనుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంధర్భంగా పుల్లల చెరువు నీటి సంఘం అధ్యక్షుడు కొలకలూరి కుమార్ మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఏరీక్షణ్ బాబు,పుల్లల చెరువు టీడీపీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్,పుల్లల చెరువు కూటమి నాయకులు నా పై నమ్మకంతో ఈ బాధ్యతను నాకు అప్పగించినందుకు ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటానని అన్నారు.చిన్న కండ్లేరు ఆయకట్టు కింద ఉన్న పంట కాలువల మరమ్మతులు, రైతుల సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని ఆయన అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సంపత్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా జరిగించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం టీడీపీ నాయకులు అధ్యక్షుడిని,ఉపాధ్యక్షుడిని పుల్లల చెరువు ఎంపీటీసీ మేడికొండ రాధ, టీడీపీ నాయకులు శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకగ్రీవమైన సాగు నీటి సంఘాల ఎన్నికలు

**కొనకనమిట్ల పెన్ పవర్ డిసెంబర్ 14**

కొనకనమిట్ల మండలంలో చెరువులకు సంబంధించిన నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ ఏకగ్రీవం కైవసం చేసుకుంది.మండలంలోని వద్దిమడుగు గ్రామంలో అధ్యక్షులుగా ఏరువ గురవయ్య,ఉపాధ్యక్షులుగా శ్రీనివాస రెడ్డి ఏకీగ్రవంగా ఎన్నికయ్యారు.వాగుమడుగు గ్రామంలో అంబూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రమేష్,అంబాపురం దెంపా కృష్ణా రెడ్డి, ఉపాధ్యక్షులు అమ్మిశెట్టి రామాంజనేయులు,పెద్దారికట్ల అధ్యక్షులుగా గొంటు యోగిరెడ్డి, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, తువ్వపాడు అధ్యక్షులుగా ముడ మంచు లక్ష్మి,ఉపాధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్లు,చిన్నారికట్ల శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యక్షులు జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 6 గ్రామాల్లో సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో టీడీపీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.



# ఏలూరు నీటి సంఘం అధ్యక్షులుగా చెంచు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 14**

మండలంలోని ఏలూరు గ్రామంలో శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా ధర్మవరపు చెంచిరెడ్డి, ఉపాధ్యక్షులు గా రాచర్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు వారికి ఎన్నికల అధికారి, మరియు మండల వ్యవసాయ అధికారి షేక్ జైను లాబ్దిన్ ధ్రువపత్రాలను అందజేశారు.

# పొదిలి మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం సత్తా



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 14**

మండలంలో శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తన సత్తా చాటింది మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల దేశం నాయకులు సాగునీటి సంఘాల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల విజయాలకు గతి కృషి చేశారు అలాగే పలు సాగునీటి సంఘాలకు తెలుగుదేశం పార్టీ కి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా కూడా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన సాగునీటి సంఘాలకు చెందిన అభ్యర్థులను మండల దేశం నాయకులు సెలవులు పూలదండలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోదండరామ స్వామి శిలా ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుర్రా

**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 14**

మండలంలోని నలదలపూరు గ్రామంలో శనివారం జరిగిన శ్రీ కోదండరామస్వామి సీతా సమేత లక్ష్మణ శిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరితో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య ,మరియు మాజీ రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ ప్రతినిధి పాశం కొండయ్య , మరియు వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

